మన
భానుపురి
ఇది సూర్యాపేట వార్తల ఉషాకిరణం

సోమవారం 26 అక్టోబర్ 2026 ఎడిటర్ :- బచ్చు పురుషోత్తం పేజీలు :- 1

కళల వల్లే విలువలతో కూడిన సమాజం ఏర్పడుతుంది

భానుపురి /సూర్యాపేట టౌన్

కళల వల్లే విలువలతో కూడిన సమాజం ఏర్పడుతుంది అని 16వ వార్డు కౌన్సిలర్ డాక్టర్ ఊర రామూర్తి యాదవ్ అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జగ్జీవన్ రావు భవన్ లో స్వర గానామృతం కార్యక్రమాన్ని జూనియర్ ఘంటసాల వెంకటేశ్వర్ల రావు ఆధ్వర్యంలో జ్ఞాన సరస్వతి కళావేదిక ద్వారా 111 పాటలతో ఏర్పాటు చేయగా గాయనీ గాయకుడు పాడి అలరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంగీతం మనిషికి ప్రశాంతత నిస్తుందని తెలిపారు. కళాకారులను గౌరవిస్తూ ఇలాంటి కార్యక్రమాలలో ప్రతి ఒక్కరు పాల్గొని సహకరించాలన్నారు.ఈ కార్యక్రమంలో జైల్ సూపరెంటెంట్ సుధాకర్ రెడ్డి విశ్రాంత అధ్యాపకుడు హామీద్ఖాన్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు చిన్న శ్రీరాములు రెడ్డి క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షురాలు ఇరికి కోటేశ్వరి దయానంద్ బండి రాధాకృష్ణారెడ్డి అబ్రహం, సత్యం, సింగ్ తదితరులు పాల్గొన్నారు.

'ఓట్ బచావో -- దేశ్ బచావో' సభను విజయవంతం చేయాలి

భానుపురి/సూర్యాపేట టౌన్

సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షులు గుడిపాటి నర్సయ్య అధ్యక్షతన 'ఓట్ బచావో -- దేశ్ బచావో' కార్యక్రమంలో భాగంగా ఆదివారం సూర్యాపేట డీసీసీ కార్యాలయంలో పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఏఐసీసీ పరిశీలకులు రాంభూపాల్ రెడ్డి నల్లగొండ--ఖమ్మం--వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ గుంజ రేణుక రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోతు భాస్కర్ వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్ మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఓటు విలువ, ప్రజాస్వామ్య పరిరక్షణ, దేశంలో నెలకొన్న రాజకీయ పరిస్థితులపై తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ఏఐసీసీ పరిశీలకులు రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని పరిరక్షించాలనే లక్ష్యంతో దేశవ్యాప్తంగా 'ఓట్ బచావో -- దేశ్ బచావో' కార్యక్రమాన్ని నిర్వహి స్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా నవంబర్ 1న ఢిల్లీలోని రాంలీలా మైదానంలో ఇండియా కూటమి పార్టీలతో కలిసి భారీ బహిరంగ సభ నిర్వహిం చనున్నట్లు పేర్కొన్నారు. ఈ సభను విజయవంతం చేసేందుకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి మాట్లాడుతూ, ఎన్నికల వ్యవస్థపై వస్తున్న ఆరోపణల నేపథ్యంలో ప్రజల్లో నెలకొన్న అనుమానాలను నివృత్తి చేయాల్సిన అవసరం ఉందన్నారు. దాదాపు వందేళ్ల క్రితం నాటి సైమన్ కమిషన్‌తో ప్రస్తుత పరిస్థితులను పోలుస్తూ వ్యాఖ్యానించారు. ఎన్నికల ప్రక్రియపై వస్తున్న ఆరోపణలపై సమగ్ర, నిష్పాక్షిక విచారణ జరగాలని, కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని, సుప్రీంకోర్టు ఈ అంశంపై విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత విలువైనదని, ఎన్నికల ప్రక్రియ పై ప్రజలకు విశ్వాసం కలిగించేలా పారదర్శకమైన చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత సంబంధిత వ్యవస్థలపై ఉందని అన్నారు. ఎన్నికల వ్యవస్థపై వ్యక్తమవుతున్న అనుమానాలపై వాస్తవాలను ప్రజల ముందుంచాలని కోరారు. 'ఓట్ బచావో -- దేశ్ బచావో' నినాదంతో ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ తన పోరాటాన్ని కొనసాగిస్తుందని సర్వోత్తమ్ రెడ్డి స్పష్టం చేశారు. ఓటు హక్కును కాపాడుకోవడం ప్రతి భారత పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ సమావేశంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు వెలుగు వెంకన్న, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోతి గోపాల్ రెడ్డి, ధారావత్ వీరన్న నాయక్, ముస్కు రాంచంద్రరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వేములపల్లి వాసుదేవరావు, జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్దుల్ రహీం, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తిరుమలప్రగడ అనురాధ, బాలకృష్ణ, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

భానుపురి /సూర్యాపేట టౌన్

మున్సిపల్ కార్మికుల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో అక్టోబర్ 26న హైదరాబాద్‌లోని ఇందిరా పార్కు వద్ద నిర్వహించనున్న ధర్నాను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు వల్లపు దాస్ సాయికుమార్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్‌ను సూర్యాపేటలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వల్లపు దాస్ సాయికుమార్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు పట్టణాల పరిశుభ్రత, పారిశుద్ధ్య నిర్వహణతో పాటు ప్రజలకు అవసరమైన అనేక సేవలను అందిస్తూ నిరంతరం శ్రమిస్తున్నారని తెలిపారు. ఎండ, వానలను లెక్కచేయకుండా విధులు నిర్వహిస్తున్న కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని విమర్శించారు. కార్మికుల శ్రమకు తగిన వేతనాలు, ఉద్యోగ భద్రత, ఇతర హక్కులు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. అలాగే వయసు పైబడటం, అనారోగ్యం లేదా ప్రమాదవశాత్తు మరణించిన మున్సిపల్ కార్మికుల కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకాల కింద ఉద్యోగావకాశాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించి కార్మిక సంఘాలతో చర్చలు జరిపి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఐక్య పోరాటాలే మార్గమని పేర్కొంటూ, హక్కుల సాధనకు మున్సిపల్ కార్మికులంతా ఐక్యంగా ముందుకు రావాలని పిలుపు నిచ్చారు. అక్టోబర్ 26న హైదరాబాద్‌లోని ఇందిరా పార్కు వద్ద జరిగే ధర్నాలో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వల్లపు దాస్ సాయికుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు చాగంటి వెంకటరమణ, జెల్లి కృష్ణ, వెంకటమ్మ, నాగమ్మ, రాములమ్మ తదితరులు పాల్గొన్నారు

పూరి సురేష్ శెట్టి నీ సన్మానించిన బుద్ధారం సర్పంచు పలుస శేఖర్

భానుపురి/వనపర్తి

డాక్టర్ పూరి సురేష్ శెట్టి గత కొన్ని సంవత్సరాల నుండి చేసినటువంటి సేవా కార్యక్రమాలను గుర్తించి భారత ప్రభుత్వం చే గుర్తింపబడినటువంటి జీవ్రన్ ఫౌండేషన్ వారు వీరి సేవలను గుర్తించి భారతరత్న లెగసి అవార్డ్ 2026 ఈనెల 12వ తేదీన ఢిల్లీలో జరిగినటువంటి కార్యక్రమంలో అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీ వాసవి సేవా సమితి జాతీయ అధ్యక్షులు డాక్టర్ పూరి సురేష్ శెట్టి కి బుద్ధారం సర్పంచ్ డాక్టర్ పల్సశేఖర్ గ్రామ పంచాయతీ ఆఫీస్ లోసన్మానించి మాట్లాడారు. పూరి సురేష్ శెట్టి కులమతాలకు అతీతంగా అదేవిధంగా వాళ్ళ ట్రస్టు ద్వారా విద్యార్థులకు ఆర్థిక సహాయం ఇలా ఎన్నో కార్యక్రమాలు చేస్తుంటారు వారికి ఇంకా ఉన్నతమైన అవార్డులు రావాలని ఆకాంక్షిస్తున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి సేవా సమితి జిల్లా ఉపాధ్యక్షుడు మా రం జగదీష్ గుప్తా, కృష్ణారావు సాంబయ్య, నాగయ్య, కురుమూర్తి లచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్ష కార్యదర్శులకు ఘనసన్మానం

భానుపురి/సూర్యాపేట

హైదరాబాదులో ఆదివారం రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమర వాది లక్ష్మీనారాయణ అధ్యక్షతన నిర్వహించిన రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యవర్గ సమావేశం లో నూతనంగా ఎన్నికైన నాగర్ కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు రాజశేఖర్ ప్రధాన కార్యదర్శి స్వామి ని రాష్ట్ర మహాసభ అధ్యక్షులు శాలువాలు కప్పి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర మహాసభ నాయకులు మాచిపెద్ది శివకుమార్, జూలూరు రమేష్ బాబు, విసనకర్రల చంద్రకుమార్, కొండూరి గోవర్ధన్, మేడిశెట్టి సురేష్, ఉప్పు ఆంజనేయులు, బలుసు శ్రీరాములు, తో పాటు పలువురు రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

ద(సరా) టీజ్ ఎక్సైజ్ శాఖ